# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర ధనుర్ రాశి రాశి ఫలితాలు

ఆదా యం: 05 రాజపూజ్యం : 04 వ్యయం : 14 అవమానం : 02

మీ జన్మనక్షత్రం మూల 1,2,3,4పా॥ పూర్వాషాఢ 1,2,3,4 పా॥ ఉత్తరాషాఢ 1వ పా॥లలో ఒకటి అయిన మీది ధనుర్ రాశి అగును.

మీ పేరులోని మొదటి అక్షరం "యే,యో,బా,బి,భూ,ధా,భా,డ,భే" అను అక్షరములలో ఒకటి అయినచో మీది ధనుర్ రాశి

శ్రీ దుర్ముఖి నామ సంవత్సరంలో ధనుర్ రాశి వారికి సంవత్సరం అంతయూ గురువు శుభ ఫలితములను కలిగించును. అఖండం యోగమును, ఖ్యాతిని, సత్యశీలతను, భాగ్యమును, పితృసౌఖ్యమును, ఆశించిన ఉద్యోగ వృత్తి జీవనమును కలిగించువాడు అగును.

ఈ సంవత్సరం అంతయూ ధనుర్రాశి వారికి శని యోగించదు. వ్యవహారపు చిక్కుల వలన అశాంతిని, కష్టనష్టములను కలిగించును. శతృత్వములు, ఆరోగ్య సమస్యలు, ఋణములు వంటి బాధలను కలిగించును.

సంవత్సరం అంతయూ రాహు కేతువులు యోగించును. శుభ ఫలితములను కలిగించును.

**దోషములు – శాంతులు :**

ఏల్నాటి శని ప్రభావ నిర్మూలన కొరకు నిత్యం శని గ్రహ కవచ పఠనం చేయవలెను. ఒక పర్యాయం శని గ్రహ శాంతి జపం జరుపవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో ఆశించిన ధనం చేతికి వచ్చును. ఉద్యోగ, వ్యాపార వ్యవహారాదులు సామాన్యం. వినోద కార్యక్రమాలందు పాల్గొందురు. మొండి పట్టుదలను ప్రదర్శించి మిత్రులను దూరం చేసుకొందురు. కళత్ర సంబంధ సంతోషాలు ఉండవు.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు ఏప్రియల్ 12, 14, 21 మరియు మే 1, 3 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు ఏప్రియల్ 13, 15, 22 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు ఏప్రియల్ 24, మే 5 తేదీలు మంచివి కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసంలో స్థాన చలనమునకు సంబంధించిన కార్యములు ఫలించును. ధన సంబంధమైన వ్యవహారములు మందకోడిగా సాగును. వేచి ఉండు ధోరణి అవసరం. సంతాన సంబంధ ప్రయత్నాలు జయమగును. మాసాంతంలో చిరకాల కోరికలు నెరవేరును. ధనాదాయం సామాన్యం.

ఈ మాసంలో మూల నక్షత్రీకులకు మే 9, 18, 28 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు మే 12, 21 మరియు జూన్ 1 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు మే 21, 23, 30 తేదీలు మంచివి కావు.

**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో వైవాహిక జీవనంలో కొద్దిపాటి చికాకులు లేదా జీవిత భాగస్వామికి ఆరోగ్య సమస్యలు ఏర్పడును. కోర్టు వ్యవహారాలు అనుకూలించవు. ధనం సర్దుబాటు జరుగును. నూతన మిత్ర వర్గం ఏర్పడును. మాస మధ్య మధ్యన ఆరోగ్య సమస్యలు బాధించును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు లాభించును.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు జూన్ 8, 15, 17, జూలై 3 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు జూన్ 7, 16, 27 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు జూన్ 17, 19, 28 తేదీలు మంచివి కావు.


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

ఈ మాసంలో తగాదాలు తొలగును. వాయిదా పడిన కార్యక్రమాలు పునః ప్రారంభం అగును. నూతన కార్యక్రమాలు అనుకూలించును. మీ శ్రమకి తగిన గుర్తింపు, ఉద్యోగ జీవనంలో ఉన్నతి లభించును. వైవాహిక జీవనం అసంతృప్తిగానే కొనసాగును. ధనాదాయం సామాన్యం.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు జూలై 5,12, 24 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు జూలై 13, 23, 24, 25 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో వ్యాపార వ్యవహారాదులు బాగుండును. భాతృవర్గం వారికి మీ సహాయం అవసరం. కార్యభారం అధికంగా ఉ ండును. మాస మధ్యమంలో ఊహించని సంఘటనలు ఏర్పడును. దేవాలయ సందర్శణ ఏర్పడును. ధనాదాయం బాగుండును. సొంత గృహ కోరిక నెరవేరును.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు ఆగష్టు 9, 11, 18 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు ఆగష్టు 12, 13, 21 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు ఆగష్టు 3, 11, 22 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ధనాదాయం బాగుండును. వ్యాపార జీవనం వారికి నూతన ఆదాయమార్గం ఏర్పడును. విలువైన వస్తువులను అమర్చుకొనగలరు. విదేశీ సంబంధ ఆదాయ ప్రయత్నాలు లాభించును. శుభవార్తలు విందురు. పితృవర్గీయులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడును.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు సెప్టెంబరు 5, 15, 16 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు సెప్టెంబరు 8, 15, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 9, 18 తేదీలు మంచివి కావు.

**7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ధనవ్యయం అధికం. ధన నష్టం ప్రాప్తించుసూచన. నూతన కార్యములకు అనుకూల కాలం కాదు. సమయోచిత నిర్ణయాలు తీసుకొనవలెను. పై స్థాయి వ్యక్తుల వలన చిక్కులు ఏర్పడును. కుటుంబ వాతావరణం అనుకూలంగానే ఉండును.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు అక్టోబరు 3, 5, 13, 14 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు అక్టోబరు 5, 15 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు అక్టోబరు 4, 7, 16 తేదీలు మంచివి కావు.

**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసం మిశ్రమ ఫలితములను కలిగించును. వ్యవహారాలలో ఆటంకములు, సహకార లేమి ఎదుర్కొందురు. వృధా ప్రయాణములు చేయ వలసి వచ్చును. శత్రు విరోధములు ఏర్పడును. ధనాదాయం సామాన్యం. కుటుంబ సభ్యులతో దూరంగా ఉండెదరు.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు నవంబరు 1,8,11,16 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు నవంబరు 2,11,17 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు నవంబరు 10, 12 తేదీలు మంచివికావు.

**9. మార్గశిరమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో కాలం అనుకూలించును. నూతన అవకాశాలను ఏర్పరచును. నూతన వ్యక్తుల ప్రవేశం ఏర్పడును. బంధుమిత్రులతో


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com





కలయిక ఏర్పడును.

ఈ మాసంలో మూలా నక్షత్రీకులకు డిశెంబరు 6, 14, 25 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు డిశెంబరు 9, 15, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు డిశెంబరు 9, 18, 25 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో కోర్టు తీర్పులు అనుకూలం. ధనాదాయం సామాన్యం. వైవాహిక జీవన విషయాలులో చికాకులు ఏర్పడును. సంతాన సంబంధమైన సంతోషాలు, సంతానలేమి దంపతుల సంతాన ప్రయత్నాలు సిద్ధించును. తీర్థయాత్రా పుణ్యఫలం లభించును. మాసాంతంలో మానసిక విచారం.

ఈ మాసంలో మూల నక్షత్రీకులకు జనవరి 2, 4, 10, 21 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు జనవరి 11, 13, 20 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు జనవరి 14, 22, 24 తేదీలు మంచివి కావు.

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి 2017 వరకూ)**

ఈ మాసంలో తలపెట్టిన ప్రయాణాలు లాభించును. వ్యాపార వ్యవహారాదులలో ధన లాభములు, ధనాభివృద్ధి ప్రాప్తించును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు లాభించును. భవిష్యత్ కొరకు తీసుకొనబోయే నిర్ణయాలు చక్కటి ఫలితాలను ఇచ్చును. యంత్రముల వలన ఇబ్బందులు ఏర్పడును.

ఈ మాసంలో మూల నక్షత్రీకులకు జనవరి 31, ఫిబ్రవరి 7, 16 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు ఫిబ్రవరి 1, 9, 17 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు ఫిబ్రవరి 10, 18, 20 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

ఈ మాసంలో సోదర, బంధు, స్నేహ వర్గం నుండి మంచి ఆదరణ లభించును. ఉన్నత వర్గాల స్నేహం ఏర్పడును. గత కాలంలో ఏర్పడిన చికాకులు తగ్గును. ధనాదాయం బాగుండును. అనారోగ్య సమస్యలు తగ్గును. కుటుంబ విషయాలలో మీ అభిప్రాయాలు ప్రాముఖ్యతను సంతరించుకొందును.

ఈ మాసంలో మూల నక్షత్రీకులకు ఫిబ్రవరి 27, మార్చి 6, 8, 17 తేదీలు మంచివి కావు. పూర్వాషాఢా నక్షత్రీకులకు మార్చి 7, 16, 18 తేదీలు మంచివి కావు. ఉత్తరాషాఢా నక్షత్రీకులకు మార్చి 2, 8, 10, 19 తేదీలు మంచివి కావు.

**శుభం**

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com